క్లుప్తంగా

ఉత్సాహంగా బాస్కెట్‌బాల్ పోటీలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విజయవాడ నగరంలోని మూడు ప్రాంతాల్లో 51వ సబ్ జూనియర్ బాలుర, బాలికల (అండర్–13) నేషనల్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్–2026 పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయి. నగరంలోని పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, మేరీస్ స్టెల్లా ఆడిటోరియం, పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ మునిసిపల్ హైస్కూల్ మైదానంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. బుధవారం మహారాష్ట్ర జట్టు కేరళ జట్టుపై 108–45 తేడాతో విజయం సాధించింది. రాజస్థాన్ జట్టు ఉత్తర ప్రదేశ్ జట్టును 78–71 తేడాతో ఓడించింది. ఢిల్లీ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించి కర్ణాటక జట్టుపై 72–29 తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో తమిళనాడు జట్టు తెలంగాణపై 62–17 తేడాతో విజయాన్ని సాధించింది. పశ్చిమ బెంగాల్ జట్టు చండీగఢ్ జట్టును 100–29 తేడాతో ఆలౌట్ చేసింది. కేరళ జట్టు పుదుచ్చేరి జట్టును 76–17 తేడాతో ఓడించింది.

హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది జైలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రేమ విఫలమైందన్న కక్షతో ఓ యువతి కుటుంబంపై బ్లేడుతో దాడికి పాల్పడిన నిందితుడికి ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు జడ్జి జి.రాజేశ్వరి బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పకీరుగూడెం ప్రాంతానికి చెందిన పఠాన్ ముజాహిద్ అలీ అనే యువకుడు అదే ప్రాంతానికి చెందిన ఒక యువతిని ప్రేమిస్తున్నానంటూ పెళ్లి చేసుకోవాలని వేధించేవాడు. వారి కుటుంబ సభ్యులు ఈ ప్రతిపాదనను నిరాకరించడంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. పెళ్లికి ఒప్పుకోకపోతే చంపేస్తానని బెదిరిస్తూ బ్లేడుతో వారి ఇంటిపైకి వచ్చి వీరంగం సృష్టించాడు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న యువతి పిన్ని కుప్ప జ్యోతి మెడపై బ్లేడుతో కోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. యువతి తల్లి భారతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదుపై కృష్ణలంక పీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి కృష్ణలంక సబ్ ఇన్‌స్పెక్టర్ పి.ఎస్.ప్రకాష్‌రావు తన సిబ్బందితో కలిసి 2022 జూలై 27న నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జడ్జి జి.రాజేశ్వరి నిందితునికి పై విధంగా తీర్పు చెప్పారు.

పార్ట్‌టైం టీచర్ల శ్రమను గుర్తించాలి

ధర్నాలో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

ధర్నా చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గురుకులాలలో పని చేస్తున్న టీచర్లు

వైఎస్సార్ సీపీ నేతలు అవినాష్, మల్లాది విష్ణు, వెలంపల్లి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో పనిచేసే పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్ల శ్రమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. పార్ట్‌టైం ఉద్యోగులు అయినప్పటికీ వారి చేత ఫుల్ టైం పని చేయించుకుంటున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మూడు రోజులుగా ధర్నా చౌక్‌లో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదన్నారు. అంబేడ్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం టీచర్స్, లెక్చరర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. మూడో రోజు దీక్షకు వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు.

జగన్ వద్దకు తీసుకెళ్తాం..

ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పార్ట్‌టైం ఉపాధ్యాయులు, అధ్యాపకుల డిమాండ్లు న్యాయమైనవన్నారు. పార్ట్‌టైం ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, నెల నెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలన్నారు. 15 డిమాండ్లతో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిద్రపోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో నారా లోకేష్, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరికీ న్యాయం చేయడం లేదన్నారు. ధర్నా చౌక్‌లో ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు తమ బాధలను చెప్పుకుంటున్నా స్పందించడం లేదని అన్నారు. సచివాలయ ఉద్యోగులు, చదువుకున్న యువత రోడ్డెక్కి ప్రశ్నిస్తే కేసులతో పాటు, వారిపై మీడియా ద్వారా 'రౌడీలు', 'గూండాలు' అని నిందలు వేయడం దారుణమని పేర్కొన్నారు. పార్ట్‌టైం ఉద్యోగులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్ట్‌టైం ఉద్యోగుల వినతి పత్రాన్ని వైఎస్ జగన్‌కు అందజేస్తామని, సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. అసోసియేషన్ ప్రతినిధులను వైఎస్ జగన్ వద్దకు తీసుకెళ్తామన్నారు.

- ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మాట్లాడుతూ గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆందోళన చేసిన వాళ్లపై ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందన్నారు. గంజాయ్ బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ అంటూ నిందలు వేస్తున్నారన్నారు. ఉద్యోగుల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు.
- ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్ట్‌టైం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ పార్ట్ టైం ఉద్యోగుల నిరసన న్యాయమైనదన్నారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పోరాటానికి వైఎస్సార్ సీపీ తోడుగా ఉంటుందన్నారు. ఈ ధర్నాలో బీఆర్ అంబేడ్కర్ గురుకులాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల అసోసియేషన్ ప్రతినిధులు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, డీవైఎఫ్ఐ, ఐద్వా, సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

కంకిపాడు: గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. ఎస్ఐ కేవైదాసు తెలిపిన కథనం మేరకు.. మండలంలోని పునాదిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ ఎదురుగా ఉన్న గ్యాస్ గోదాము సమీపంలోని పంట బోదెలో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు వీఆర్‌ఓ అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వయస్సు 45–50ఏళ్ల మధ్య వయస్సు ఉంటుందని నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలి ఆచూకీ, మృతికి గల కారణాలు నిర్ధారించేందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దాసు తెలిపారు.

చికిత్స పొందుతూ మరొకరు..

మైలవరం: మైలవరం పరిసర ప్రాంతాల్లో సుమారు నెల రోజులుగా సంచరిస్తూ కనిపించిన సుమారు 60 నుంచి 70ఏళ్ల మధ్య వయస్సు గల గుర్తుతెలియని మగ వ్యక్తి మైలవరం ఎల్‌బీఆర్‌సీఈ సమీపంలోని దర్గా వద్ద అనారోగ్యంతో ఉన్నట్లు తెలిసిందని పోలీసులు బుధవారం తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఈ వ్యక్తిని ఈ నెల 24న మైలవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా.. ఈ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వద్ద గుర్తించడానికి ఎలాంటి ఆధారాలు లభించలేదని, తెలిసిన వారు 94407 96447కు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్ఐ సుధాకర్ కోరారు.

పట్టాలపై ఎన్నిసార్లు హక్కులు కల్పిస్తారు బాబూ?

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎన్నికల వేళ పేదలకు ఇళ్ల పట్టాభిషేకం పేరుతో విజయవాడలో నిర్వహించిన ఆర్భాటపు సభలో చంద్రబాబు చెప్పినవన్నీ బూటకపు మాటలేనని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆరోపించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రస్తుతం పంపిణీ చేస్తానన్న 24,042 పట్టాల్లో 21,456 పట్టాలు గత ప్రభుత్వంలో ఇచ్చినవేనని ఆయన పేర్కొన్నారు. కేవలం 2,586 మాత్రమే కూటమి పట్టాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. వాటికే పెద్ద ఎత్తున సభ పెట్టి, ప్రజా ధనంతో బస్సుల్లో ప్రజలను తరలించడం అవసరమా అని దేవినేని అవినాష్ ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు, ఇప్పటి వరకూ చంద్రబాబు 16 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఎప్పుడైనా పేదలకు ఇళ్లస్థలాల కోసం సెంటు భూమి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలనే తాము ఇస్తున్నట్లు అబద్ధాలు చెప్పి వేస్తున్నారని ఎద్దేవా చేశారు. విజయవాడలో లక్ష మంది పేదలు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని, వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పట్టాభిషేకం అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. అంతేకాదు తనకు తానే వాటర్ మ్యాన్ అనే బిరుదు ఇచ్చుకున్నారని, రాష్ట్రంలో ఆయన కట్టిన ప్రాజెక్టు ఒక్కటైనా ఉందా అని అవినాష్ ప్రశ్నించారు. ఆయన వాటర్ మ్యాన్ కాదు, కరువు మ్యాన్ అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

లేబర్ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న కార్మిక నాయకులు

పటమట(విజయవాడతూర్పు): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్మికుల ఉన్నతికోసం ఉండాలని, పథకాల అమలు కోసం కాదని, పాత పద్ధతిలో సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక బోర్డు డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయ ఏఎల్‌వో రాజేష్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్రంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలను ఇప్పటి వరకు కార్మిక శాఖమంత్రి పట్టించుకోకపోవటం శోచనీయమని, దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అక్టోబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పట్టణ మండల ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ధర్నాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. విజయవాడ సెంట్రల్ ఈస్ట్, మూడు పట్టణ నాయకులు నాగేశ్వరరావు, గురుమూర్తి, వీటీ రాజు, గోవిందు, బాబూరావు, సుబ్బారెడ్డి, రణస్థలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

సీపీ ప్రకటనపై బార్ అసోసియేషన్ ఆగ్రహం

న్యాయవాదులతో కలిసి దీక్షలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి

విజయవాడలీగల్: విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న న్యాయవాదులపై పోలీసులు లాఠీచార్జ్ చేయలేదని, పోలీసుల వద్ద లాఠీలే లేవంటూ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ విడుదల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని బార్ అసోసియేషన్ ఖండించింది. బుధవారం కోర్టు కాంప్లెక్స్‌లో బెజవాడ బార్ అసోసియేషన్(బీబీఏ) హాలులో న్యాయవాదులు నిరాహారదీక్షలు చేపట్టారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీబీఏ అధ్యక్షుడు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోలీసుల చేతుల్లో నాలుగు అడుగుల లాఠీలు ఉన్న దృశ్యాలతో కూడిన దాదాపు 20 ఫొటోల ఆధారాలు తమ వద్ద స్పష్టంగా ఉన్నాయని వెల్లడించారు.

పోలీసుల దుశ్చర్యలు..

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పోలీసు అధికారులతో ముందుగా చర్చించి, వారి సూచనల మేరకే సమయం మార్చుకుని న్యాయవాదుల రక్షణ చట్టం కోసం ప్రశాంతంగా బయలుదేరిన తమపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్ల సీనియర్ న్యాయవాది గౌతంరెడ్డిపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన సొమ్మసిల్లి పడిపోయారని, చికిత్స కోసం ఐసీయూలో చేర్చాల్సి వచ్చిందని తెలిపారు. ఘటనలో మహిళా న్యాయవాది మనువులేటి శ్రీదేవిపై చేయి చేసుకుని, ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. సంఘటనా స్థలంలో కనీసం ఒక్క మహిళా పోలీసు కూడా లేకపోవడం నిబంధనలకు విరుద్ధమని మండిపడ్డారు. లాయర్లపై జరిగిన దాడులను సమర్థించుకుంటూ, పత్రికల్లో వచ్చిన నిజాలను కప్పిపుచ్చేందుకు పోలీస్ కమిషనరేట్ అభూతకల్పనలతో ప్రకటనలు ఇస్తున్నారని బార్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా..

విజయవాడ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న 142 బార్ అసోసియేషన్లు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ విధులను బహిష్కరించారని చెప్పారు. గురు, శుక్రవారాలలో కూడా శాంతియుత నిరసనలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరించనున్నట్లు లక్ష్మీనారాయణ ప్రకటించారు. నిరాహార దీక్షలో సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి, ఒగ్గు గవాస్కర్, అబ్దుల్ రజాక్, అదాంకుమార్, బూదాల సౌమ్య, పొట్లూరి ప్రశాంతి, బుర్రా దయామణి, యర్ల సుజాత, నరహరిశెట్టి జ్యోతి, ఓగిరాల సునీత, కొత్త మహేశ్వరి, సుభాని, ప్రతాప్, కంతేటి విజయ్‌కుమార్, గర్రం రవికుమార్ పాల్గొన్నారు.

న్యాయవాదులకే రక్షణ లేకపోతే..

సీనియర్ న్యాయవాది పూనూరు గౌతమ్‌రెడ్డి రిలే నిరాహారదీక్షలో పాల్గొని, ప్రసంగిస్తూ ప్రజల పక్షాన నిలబడి న్యాయం చేసే న్యాయవాదులకే రాష్ట్రంలో రక్షణ లేకపోతే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఒగ్గు గవాస్కర్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

దురుసు ప్రవర్తన చేయలేదు..

లబ్బీపేట(విజయవాడతూర్పు): న్యాయవాదులంటే తమకు ఎంతో గౌరవం ఉందని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కొంత మంది న్యాయవాదులు తమ డిమాండ్స్‌పై నిరసన తెలిపే సమయంలో, అదే రూట్‌లో ముఖ్యమంత్రి [illegible] కాన్వాయ్ పర్యటన ఉండటం, ఆ సమయంలో వీవీఐపీ భద్రత, సాధారణ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కేవలం రెండు నిమిషాలు ఆగాలని కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ న్యాయవాదులు రోడ్డుపై బైఠాయించడంతో ఆ సమయంలో పోలీసులు వారికి నచ్చచెప్పి, అంబేడ్కర్ స్మారక ద్వారం వద్దకు పంపగా, వారు వినతి పత్రం సమర్పించారని తెలిపారు. న్యాయవాదుల పట్ల ఎలాంటి దురుసు ప్రవర్తన చేయలేదని, పోలీసుల చేతిలో లాఠీలు సైతం లేవని ఆ ప్రకటనలో తెలిపారు.

పోలీసు కస్టడీకి అనుమతి

విజయవాడలీగల్: అక్రమ మద్యం రవాణా కేసులో చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఏసీబీ న్యాయస్థానం అనుమతిచ్చింది. కాగా కారుమూరి సునీల్ కుమార్ కస్టడీ పిటీషన్‌ను తిరస్కరించింది. వివరాలు ఇవి.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన అక్రమ మద్యం రవాణా కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కారుమూరి సునీల్‌కుమార్, కారుమూరి వెంకట నాగేశ్వరరావులను ఐదు రోజుల కస్టడీ కోరుతూ సిట్ అధికారులు ఏసీబీ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేయగా.. డిఫెన్స్ న్యాయవాది దాసరి అనిల్‌కుమార్ కారుమూరి సునీల్‌కుమార్‌ను సిట్ అధికారులు లోగడనే విచారించారని వాదించారు. అనంతరం న్యాయమూర్తి సునీల్‌కుమార్ కస్టడీని తిరస్కరించారు. కాగా కారుమూరి నాగేశ్వరరావును ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో కారుమూరి నాగేశ్వరరావు తరఫున దాఖలైన బెయిల్ పిటీషన్‌పై కౌంటర్ నిమిత్తం వాయిదా వేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 3వ అంతస్తు, కెఫిన మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. ప్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) తోటి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీత:** శ్రీ మాన్యాం వి.ఎస్. జనార్దన రావు, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.24-28/6-13, ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, మణికంఠ ప్లాజా, విజయవాడ - 520003. **వేరొక చిరునామా:** డి.నెం.9-1-21, వేముల వారి సందు, బ్రాహ్మణ వీధి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520001. నాకు **డిమాండ్ నోటీసు తేది.30-09-2025** ప్రకారం **తేది.30-09-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.42,63,158/-** (అక్షరాల నలభై రెండు లక్షల అరవై మూడు వేల నూట యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.01.10.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా ఉంటే అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.22-10-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించబడినది.

సెక్యూర్డ్ ఆస్తి వివరములు

షెడ్యూల్: ఎన్.టి.ఆర్. జిల్లా (పూర్వం కృష్ణా జిల్లా) విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ రూరల్ పోరంకి తాలూకు రీ-సర్వే నెం.18/4 రు. అసెస్మెంట్ నెం.1073233061కు దాఖలా... **1వ ప్రతి స్థల వివరం: తూర్పు :** దేవరపల్లి వరదయ్య గారి ఆస్తి - అ.42-0లు, **దక్షిణం:** అ.33-0 లు వెడల్పు గల రోడ్డు - అ.62-0లు, **పడమర :** అ.33-0లు వెడల్పు గల రోడ్డు - అ.42-0 లు, **ఉత్తరం :** అమరావు పునీత గారి వల్ల కందుగట్ల విశ్వేశ్వర్‌గారు క్రయం పొందిన ఆస్తి- అ.62-0లు.
యీ హద్దుల మధ్య గల మొత్తం చ.గ.290-0లు లేక చ.మీ.242-81కు స్థలములో మీకు విక్రయించిన అవిభక్తపు మరియు అవిభాజ్యపు చ.గ.29-0లు లేక చ.మీ.24.247 కు స్థలమున్నూ.
2వ ప్రతి కట్టడ వివరం: పై 1వ ప్రతి దాఖలా మొత్తము స్థలములో "మహాదేవ్ రెసిడెన్సీ" అను పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్ అపార్టుమెంట్లో నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం.401కు దాఖలా ఆస్తి కృష్ణాజిల్లా, విజయవాడ జెవివిఆర్‌. సబ్ రిజిస్ట్రారు కార్యాలయ రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5872/2023, తేది.16.05.2023 ప్రకారం శ్రీ మాన్యాం వి.ఎస్. జనార్దన రావు, తండ్రి : వెంకటేశ్వరరావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** స్టెయిర్‌కేస్, కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై
యీ హద్దుల మధ్య చ.అ.800లు ప్లింతేరియా, చ.అ.110లు కామన్ ఏరియా, చ.అ.122లు కారు పార్కింగ్ ఏరియా ఏక్ డ్రైవ్-వే తో గా గల ఫ్లాటు కట్టడమున్నూ, యందలి ఎలక్ట్రికల్ సర్వీసు మీటరు, దాని సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా, సదరు మొత్తం అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన స్టెయిర్‌కేస్, కామన్ ఏరియాస్, కామన్ కారిడార్స్, కామన్ హాల్, డ్రైనేజ్, లిఫ్ట్ వగైరా ఉమ్మడి వసతులు మరియు వసతుల యందు బాటుబడు హక్కులతో సహా.

రిజర్వు ధర : రూ.37,00,000/- ధరావత్తు : రూ.3,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీతలు: 1) శ్రీమతి పఠాన్ హసీన, భర్త : యూనస్ ఖాన్ పఠాన్, 2) శ్రీ యూనస్ ఖాన్ పఠాన్, తండ్రి : ఇస్మాయిల్ ఖాన్ పఠాన్,** డోర్ నెం.10-166, మొదటి అంతస్తు, అశోక్ నగర్, సిరిస్ కంపెనీ ప్రక్కన, సిద్ధార్థ మహిళా రోడ్డు, విజయవాడ - 520007. **వేరొక చిరునామా:** డోర్ నెం.61-28/2-8, రణాదు కాలనీ, రాణిగారితోట నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. వారు **డిమాండ్ నోటీసు తేది. 05-05-2025** ప్రకారం **తేది.03-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.44,69,687/-** (అక్షరాల నలభై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.04.05.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా ఉంటే అలాగే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై తేది:22-10-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించబడినది.

షెడ్యూల్ ఆస్తి వివరములు:

ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధి, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కానూరు గ్రామ రీ సర్వే నెం.208/1 కు దాఖలా చ.గ.367.4 లున్నూ, రీ సర్వే నెం.208/1కు దాఖలా చ.గ.186.6 లున్నూ, రీ సర్వే నెం.208కు దాఖలా చ.గ.126 లున్నూ, రీ సర్వే నెం.208/3కు దాఖలా చ.గ.105.84 లున్నూ, వెరసి చ.గ.785.84లు స్థిరాస్తికి **హద్దులు: 1వ ప్రతి : తూర్పు :** ఐతరం కానూరు ఆస్తి కొంతవరకున్నూ, 2వ ప్రతి దాఖలా ఆస్తి కొంత వరకు - అ.90.0 లు, **దక్షిణం :** కాకాని రమాదేవి గారి ఆస్తి - అ.56.0లు, **పడమర :** అ.36 లు వెడల్పు గల రోడ్డు - అ.90.0 లు, **ఉత్తరం :** డొంక రోడ్డు అని పిలువబడే పంచాయితీ రోడ్డు - అ.56.0 లు.
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.560.0లు లేక చ.మీ.468.232 కు స్థలమున్నూ...
2వ ప్రతి : తూర్పు : ఐతరుల కానూరు ఆస్తి కొంతవరకున్నూ, షేక్ సుభాని గారి ఆస్తి కొంత వరకు - అ.63.6 లు, **దక్షిణం :** ఐతరుల కానూరు ఆస్తి - అ.32.0లు, **పడమర :** 1వ ప్రతి దాఖలా ఆస్తి - అ.63.6 లు, **ఉత్తరం :** డొంక రోడ్డు అని పిలువబడే పంచాయితీ రోడ్డు - అ.32.0 లు.
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.225.84లు లేక చ.మీ.188.831 కు స్థలమున్నూ...
వెరసి పై 1,2 ప్రతుల దాఖలా మొత్తం చ.గ.785.84 లు లేక చ.మీ.657.064 కు స్థలములో అవిభక్తపు బాటుబడు హక్కులకు రాగల చ.గ.52.133లు లేక చ.మీ. 43.589 కు స్థలమున్నూ..
బి-షెడ్యూలు: పై ఎ-షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించిన "సూర్యా ఎన్‌క్లేవ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ నందలి గ్రౌండ్ ఫ్లోరులోని ఫ్లాట్ నెం.101 (గ్రౌండ్ ఫ్లోరు)కు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.6911/2019, తేది.30.07.2019, జెవివిఆర్ పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా ప్రకారం శ్రీమతి పఠాన్ హసీన, భర్త : యూనస్ ఖాన్ పఠాన్ & శ్రీ యూనస్ ఖాన్ పఠాన్, తండ్రి: ఇస్మాయిల్ ఖాన్ పఠాన్ వారికి చెందినది. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్, మెట్లు మరియు ఫ్లాట్ నెం.102
యీ నాలుగు హద్దుల మధ్య చ.అ.1360లు ప్లింతేరియా మరియు కామన్ ఏరియాలతో సహా గల ఫ్లాటున్నూ, చ.అ.75లు పార్కింగ్ ఏరియా గల ఫ్లాటున్నూ, బాటుబడు హక్కులు, యావత్తు యూటిమెంట్ హక్కులతో సహా కలదు.

రిజర్వు ధర : రూ.37,00,000/- ధరావత్తు : రూ.3,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 22-10-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిII ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:01-10-2026 నుండి 21-10-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పొందుపరిచిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, లాగిన్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/e-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వర్తించే స్టాంపు డ్యూటీలు ఇతర ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటుటరీ/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆస్తి గల బిడ్డర్లు ఇ-వేలం మాడ్యూల్ PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో ప్రతిబింబించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఆ జమకు కొంత సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

తేది: 30-09-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తల్లికి తల కొరివి పెట్టిన కూతుళ్లు

ఆటోనగర్(విజయవాడతూర్పు): వృద్ధురాలైన తన తల్లి తుది శ్వాస విడవడంతో కూతుళ్లే తల కొరివి పెట్టిన ఘటన పెనమలూరు మండలం కానూరులో బుధవారం జరిగింది. వివరాలు ఇవి.. కానూరు గ్రామానికి చెందిన ముదిగొండ అమ్మ (86) అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలికి కొడుకులు లేరు. నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తె గతంలోనే చనిపోయింది. దీంతో తల్లి అంత్యక్రియలను మిగిలిన కుమార్తెల్లో ఇద్దరు కుమార్తెలు భీమవరపు లలితకుమారి, ధర్మవరపు లక్ష్మీరాణి చేతుల మీదుగా జరిగించారు. భీమవరపు లలితకుమారి తల కొరివి పెట్టగా.. మరొక కూతురు ధర్మవరపు లక్ష్మీరాణి పాడె మోశారు.

పవర్ లిఫ్టర్ చంద్రకళకు స్వాగతం

విమానాశ్రయం(గన్నవరం): కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సీర చంద్రకళకు బుధవారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన ఈ పోటీల్లో 76 కిలోల మహిళల విభాగంలో చంద్రకళ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం అందుకుంది. విమానాశ్రయంలో చంద్రకళకు ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, పవర్ లిఫ్టింగ్ కోచ్‌లు, క్రీడాకారులు, కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆమెను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.

మరో ఇరువురు క్రీడాకారులకు..

కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 76 కిలోల విభాగంలో బంగారు పతకం గెలుచుకున్న లిఖిత, 47 కేజీల జూనియర్ విభాగంలో రజత పతకం సాధించిన మధిర షానూన్ కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు.

పారామెడికల్ బోర్డు సెక్రటరీగా సుమైల కొనసాగింపు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు సెక్రటరీగా బి. సుమైల మరో రెండేళ్లు కొనసాగనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఆమె గతంలో సిద్ధార్థ వైద్య కళాశాలలో అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ ఫారిన్ సర్వీసుపై రెండేళ్ల కాల పరిమితితో 2024 అక్టోబరులో పారామెడికల్ బోర్డు సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ ఏడాది అక్టోబరుతో కాలపరిమితి ముగియనుంది. ఈ తరుణంలో మరో రెండేళ్లు ఆ పదవిలో కొనసాగిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి. వీరపాండ్యన్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

స్టాక్ మార్కెట్‌లో నష్టాలు..
క్రెడిట్ ఆఫీసర్ ఆత్మహత్య

మృతి చెందిన కల్యాణ్‌కుమార్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ నష్టాలు ఓ ప్రైవేటు ఉద్యోగి ఉసురు తీశాయి. ఈ ఘటన విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ బుధవారం కలకలం రేపింది. సేకరించిన వివరాల ప్రకారం.. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ నందమూరినగర్ ప్రాంతానికి చెందిన భోజనపు కల్యాణ్ కుమార్ (34) కృష్ణలంక యూనియన్ బ్యాంకులో క్రెడిట్ ఆఫీసర్‌గా పని చేస్తుంటాడు. ఇతనికి వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన దామెర్ల కవిత అనే ప్రభుత్వ టీచర్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప, బాబు సంతానం ఉన్నారు. ఉద్యోగం నిమిత్తం భార్య కవిత అక్కడే తన పుట్టింటి వద్ద ఉంటూ అప్పుడప్పుడు విజయవాడ వచ్చి వెళ్తూ ఉంటుంది. కల్యాణ్ కుమార్‌కు స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేయడం అలవాటు. అందులో పెట్టుబడులు పెడుతూ ఉండేవాడు. ట్రేడింగ్‌లో దెబ్బతినడంతో సుమారు రూ.1.5 కోట్ల వరకూ నష్టపోయాడు. ఆ నష్టం భరించలేక బ్యాంకు లోన్లు తీసుకోవడం, తెలిసిన వారి వద్ద మరికొంత అప్పులు చేయడంతో ఆయనపై అప్పుల బాధలు ఎక్కువయ్యాయి. దీంతో వాటిని భరించలేక మంగళవారం రాత్రి ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

నువ్వు.. పిల్లలు జాగ్రత్త...

రోజూ భార్య కవితకు ఫోను చేసి మాట్లాడే కల్యాణ్‌కుమార్ మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో భార్యతో మాట్లాడాడు. నువ్వు.. పిల్లలు జాగ్రత్త అని చెప్పి ఫోను పెట్టేశాడు. భర్త నుంచి మళ్లీ ఫోన్ రాకపోవడంతో కవిత రాత్రి 10 గంటలకు మరల కల్యాణ్‌కు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. బుధవారం ఉదయం నిద్రలేచి ఫోను చేసినప్పటికీ కల్యాణ్ ఫోన్ పనిచేయకపోవడంతో అనుమానం వచ్చిన ఆమె వారికి తెలిసిన వ్యక్తిని తన భర్త ఉంటున్న నందమూరి నగర్ ఎస్వీఎస్ ఎన్‌క్లేవ్‌కు పంపింది. ఆ వ్యక్తి వచ్చి ఎంతసేపు తలుపు కొట్టినా తీయకపోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో తలుపును పగలగొట్టి చూడగా హాల్లో ఉన్న ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని కల్యాణ్ వేలాడుతూ కనిపించాడు. వెంటనే వైద్యులను పిలిచి పరీక్షించగా అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

- శ్రీవాణి క్లాసెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 95450 08940 [B-779878]
- 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001), ✆ 99486 65678 [B-65]

Real Estate

PLOT FOR SALE
- దసరా ఆఫర్ : 10 గ్రా గోల్డ్ & రిజిస్ట్రేషన్ ఫ్రీ ప్రకాశం జిల్లా, అద్దంకి దగ్గర ముండ్లమూరులో 22 సెంట్లు 96 ఎర్రచందనం / శ్రీ గంధం చెట్లు తో 9 లక్షలు మాత్రమే. ✆ 83851 39988 [B-1320738]
- విజయవాడ, జక్కంపూడి YSR సర్కిల్ దగ్గర , పైపుల రోడ్ కు వెళ్ళు మెయిన్ రోడ్ కు దగ్గరలో 200 చ. గ (గజం 20000/-) స్థలము అమ్మకానికి కలదు. ✆ 8301494181 [B-1321918]

Wanted

- We are Looking for, (A)Tele Callers -10 Nos, F, Deg, 1Yr. Exp, Sal 14-16k, (B) Receptionist, F, Deg, 2Yr Exp, Sal 15K-17K ✆ 94815 61331 [B-330]
- ఆటో డ్రైవరు (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) ఆఫీస్ బాయ్ (టాలీ, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన) మగవారు కావలెను. సం|| 83900 83900 [B-332]
- లేడీ రిసెప్షనిస్ట్, ఫుట్ మసాజ్, హెడ్ మసాజ్‌కు ఫిమేల్ స్టాఫ్ కావలెను. రెయిన్‌బో హెడ్ అండ్ ఫుట్ రిలీఫ్ వెల్‌నెస్ సెంటర్, విజయవాడ. 8125045888 [B-1320740]
- ప్రముఖ సెక్యూరిటీ సంస్థ విజయవాడలో కానూరు, నిడమానూరులో సెక్యూరిటీ గార్డులు కావలెను Q: టెన్త్ వ. 50 లోపు, జీ. 16 వేలు to 19500, డ్యూ12గం. PF, ESI. ✆ 73861 79818 [B-803466]
- విజయవాడ తాడిగడప నందు గల ప్రముఖ హాస్పిటల్ నందు జాబ్ చేయుటకు వార్డ్ బాయ్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 83674 80999, 83874 90999 [B-803461]
- నిడమానూరు గోడౌన్‌లో పనిచేయుటకు మేల్ హెల్పర్స్ కావలెను. షిఫ్ట్ డ్యూటీస్, జీతం: 14000-16000 PF+ESI, వ: 19-35 సం|| లోపు, Ph: 8686242288 / 9391717062. [HA-254]
- నాని(ఆయా) USAలో 6నెలల చిన్న పాపను చూసుకొంటూ వంట చేయుటకు USA "VISA" కలిగివున్న 45-60 సం.ల వయస్సు మహిళ కావలెను సంప్ర:(11am-9pm) 8019188715 [H-805555]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకు మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
9010210386 9010201611 9505507329 9010577796 9010210382